


# నవభూమి

జిల్లా అనుబంధం

01 ఆగస్టు,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 8 నుంచి ఇంటర్ వరకు చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ
- 5 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 470 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి చర్యలు
- కూసుమంచి జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/కూసుమంచి,నవభూమి, జూలై 31:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, కష్టాలు ఉన్నా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షలతో జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి జూనియర్ కళాశాలను





ఈ సంవత్సరంలోనే ప్రారంభిస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 10వ తరగతి చదివే ఆడ పిల్లలకు గత సంవత్సరం సైకిళ్ళను పంపిణీ చేశామని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి వచ్చిన విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం 8 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు సైకిల్స్ అందిస్తానని అన్నారు. విద్యారంగంలో కాస్త వెనుకబడి ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని విద్య పట్ల అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో 470 కోట్ల రూపాయలను విద్యా రంగంలో పాలేరు నియోజకవర్గానికి మంజూరు చేశామని అన్నారు. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, 208 కోట్లతో జే.ఎన్.టి.యూ. ఇంజనీరింగ్ కాలేజీ, 46 కోట్లతో ఐటిఐ కళాశాల, 5.5 కోట్ల జూనియర్ కళాశాల, తిరుమలాయ పాలెం హాస్టల్ 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని అన్నారు. హైదరాబాద్ సమీపంలో అభివృద్ధి చేస్తున్న ఫోర్త్ సీటీ లో పిల్లలకు నైపుణ్యం నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్న పేద పిల్లలను మణి రత్నాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. పిల్లలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. పాఠశాలలో 3 కంప్యూటర్ ట్రైనింగ్ ట్యూటర్ లను నియమించేందుకు 3 లక్షల నిధులు మంత్రి మంజూరు చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్ తో పాటు పాఠశాలకు ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తుందని, ఇందులో భాగంగా జూనియర్ కళాశాలను 5 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రివర్యులు ఆదేశించారని, డిసెంబర్ చివరి నాటికి పాఠశాల ఎదురుగా జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తామని అన్నారు. ప్రస్తుత స్కూల్ లో 177 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారని, ఇక్కడ జూనియర్ కళాశాల రావడం చాలా సంతోషకరమని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా వచ్చేందుకు ఆడపిల్లలకు దోహదపడేలా మంత్రివర్యులు ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని అన్నారు. చదువు మించిన ఆస్తి మరోకటి లేదని, చదువు ఉంటే జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. పీఎం శ్రీ క్రింద ఈ పాఠశాలను ఎంపిక చేసి ల్యాబ్, ఏఐ టూల్స్ ద్వారా విద్యా బోధన వంటి అనేక సౌకర్యాలను కల్పించామని, పిల్లలు ఈ సదుపాయాలను వినియోగించు కుంటూ బాగా చదువు కోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 75 మంది లబ్దిదారులకు కళ్యాణ



లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు సైకిళ్లను అందజేసి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ స్కూల్ ఆవరణలో సైకిల్ నడిపి పిల్లల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది, లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో, సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.



ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ, కరివేపాకు మరియు ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు.

## ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు

- ప్రజలు సామాజిక బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జర్వం లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- కూసుమంచి మండల కేంద్రంలోని, ఆయుర్వేద, యునానీ, హెూమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



## గుండాల గుండె చప్పుడు పూనెం లింగన్నకు ఘన నివాళి



**గుండాల జులై 31 నవభూమి:** గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో గురువారం కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా లింగన్న ఫోటోకు పూలమాల ఏసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా మండల నాయకులు ఎట్టి రాంబాబు అధ్యక్షతన వహించగా, గుండాల మండల కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న గురువారంనాటికి మరణించి 5 సంవత్సరాలు నిండి 6వ సంవత్సరములో అడుగుపెట్టడం జరిగిందని అన్నారు. అందుకు గాను లింగన్న ఈ ప్రాంతా ప్రజలకు, ప్రాంతానికి వెలుగు చూపాడని అన్నారు. లింగన్న రాజకీయ జీవితం ఎంతో చైతన్యవంతమైనది, దొరన్న, ఎల్లన్న, బాటన్న, రవన్న, రాయల చంద్రశేఖర్అన్న ల వాళ్లతో సాహసమై ఎంతో చైతన్యమైన రాజకీయ భవిష్యత్తును ఎంచుకున్నాడు. గ్రామ కమిటీ స్థాయి నుంచి అంచలంచలుగా రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదగలిగారు మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరిజనుల కోసం శక్తి వంతెన లేకుండా కష్టపడి పోడు భూముల హక్కుల కోసం ఫారెస్ట్ అధికారులతో చర్చలు జరిపి పోడు భూముల హక్కులను సాధించి పెట్టారు. గుండాల ప్రాంత ప్రజలను చైతన్యవంతం చేశారు ఏజెన్సీ గ్రామా లలో విద్యా కోసం వైద్యం కోసం రహదారుల కోసం వ్యవసాయ రైతులకు వడ్డీ వ్యాపారాల ఆగడాలను అరికట్టారు ఈ సమస్యలన్నీ పరిష్కరించడంలో కామ్రేడ్ లింగన్న పాత్ర ఎంతో గొప్పగా ఉండడం చూసి ఓర్వలేక ఆనాటి టిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం కామ్రేడ్ లింగన్నను హత్య చేయడం జరిగింది. కామ్రేడ్ లింగన్న ఆశయ సాధన కోసం గుండాల మండల ప్రజలు ఉద్యమించినప్పుడే నిజమైన నివ్వాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పిలుపునిస్తా ఉన్నది. ఈ కార్యక్రమంలో పూనెం కృష్ణ, కొమరం శ్రీను, తాటి సత్యం, గట్టి రమేష్, పూణెం నారాయణ, ఎట్టి సూర్యం, తదితరులు పాల్గొన్నారు

## బిసి రిజర్వేషన్‌కు చట్టభద్దత కల్పించాలి: బొమ్మెర రాంబాబు



**గుండాల జులై 31 నవభూమి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసి కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధత కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకుడు బొమ్మెర రాంబాబు డిమాండ్ చేశారు. బీసి కులాల రిజర్వేషన్ విషయం కేవలం వారి ఎన్నికల నినాదమె తప్ప కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు బీసి కులాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. రాజ్యాంగంలో బీ సి కులాల అభ్యున్నతి కోసమే డాక్టర్ అంబేద్కర్ 340 అధికరణ పొందు పరిస్తే రాజ్యాంగం అమలులోకి వచ్చి 90 సంవత్సరాలు కావస్తున్నా ఎందుకు ఈ కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించరు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థపాకులు కాన్షిరాం 1992 సంవత్సర కాలంలో అప్పటి ప్రధాని వి పి సింగ్ హయం లో బీసి కుల గణన చెయ్యాలని పార్లమెంట్ సమావేశాల్లో వత్తిడి చేస్తే ఆనాడు బీసి కులాల జాబితా రిపోర్ట్ చెయ్యాలని అప్పటి ఉప ప్రధాని దేవీలాల్ ని కమిషన్ గనియమించిది. ఆ తర్వాత ఏర్పడిన బిజెపి పార్టీ బీసి కులాల జాబితాను పట్టించుకోకుండా వ్యవకరించిదని ఈ సందర్భంగా గుర్తు చేసినారు. ఈ దేశంలో బీసి కులాల అభ్యున్నతి కోసం పని చేసే ఏకైక పార్టీ ఒక్క బహుజన్ సమాజ్ పార్టీ అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ నిర్మాణానికి ప్రణాళికలు

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 31:** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి మంత్రివర్యులు తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు.

మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.









# పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

- **అనుమతి లేకుండా ఇండ్ల మధ్య మసీదు ఏర్పాటు ఇబ్బంది**
- **పాత మసీదుకు బదులు అతి సమీపంలోనే నూతన మసీదు నమాజ్‌లకు అనుకూలం**
- **విలేకరుల సమావేశంలో బాధితుడు మహమ్మద్ మహబూబ్ అలీ**

**ఖమ్మం, నవభూమి జూలై 31 :** ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్‌లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా లేదా ఉర్దూ మదర్సా, లేదా కమ్యూనిటీహాల్ నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని అదే గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ ఆలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ... పాత మసీదులో నమాజ్‌లు చేసుకోవడానికి సరిపడా స్థలంలేక ఇండ్ల మధ్యలో మా ఇంటిని ఆనుకొని ఉండడం వల్ల అసౌకర్యంగా ఉన్నదని భావించి గొల్లగూడెం ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు కలిసి అతిసమీపంలోనే కేవలం 150 అడుగుల దూరంలో నూతన మసీదు ఏర్పాటు చేసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకుంటున్నారన్నారు. అదే గ్రామంలో ప్రార్థనల కొరకు మరొక మసీదు కూడా ఉందని తెలిపారు. కానీ సరైన స్థలం లేకపోయినా, ఇండ్లమధ్య ఇబ్బంది



ఉంటుందన్నా కూడా పాత మసీదులో అనుమతి లేకుండానే మసీదు నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి విషయం మసీదు కమిటీ, ముస్లిం పెద్దలకు తెలిపామన్నారు. భారీ శబ్దాలు, కొత్త వ్యక్తులు జమాతులుగా పదుల సంఖ్యలో భక్తి ప్రసంగాలు చేస్తుంటారు. వాటి ద్వారా చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని అడిగినందుకు దౌర్జన్యంగా మాట్లాడుతున్నారు, మా విన్నపాన్ని మన్నించడంలేదు, మాకు మనశ్శాంతి లేకుండా పోయిందని చివరికి, పోలీసులు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన స్పందన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని పేరుతో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని వేడుకున్నారు. నిరుపేదలమైన మాకు ఈ ఇల్లు తప్ప వేరే ఇల్లు లేదు, ఇంటిని వదలి వెళ్లి వేరే చోట ఇల్లు కొనుక్కునే స్తోమతలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదు నిర్మించుకోవాలంటే గొల్లగూడెం గ్రామం పక్కనే ఉన్న 72 ఎకరాల్లో వక్ఫ్ బోర్డు స్థలంలో విశాలమైన ప్రదేశంలో కూడా మసీదును నిర్మించుకోవచ్చన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



**టేకులపల్లి జూలై 31 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 36 గ్రామ పంచాయతీల్లో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ సాట్ డైరెక్టర్ నిర్మల, ఎస్టియం వేణు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అనూష, స్టేట్ రిసోర్స్ పర్సన్ లు రాజశేఖర్, సుశీల, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్, అదనపు కార్యక్రమాదికారి కాలంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఉపాధి వేతన దారులు, గ్రామస్తులు మేటులు హాజరయ్యారు

# చేపలు వేటకు వెళ్లి కట్టలేరులో ముగ్గురు వ్యక్తుల గల్లంతు



**ఎర్రుపాలెం, నవభూమి, జులై 31 :** మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపలవేటకు కట్లేరుకి వెళ్లి గల్లంతు అయినా సంఘటన గురువారం జరిగిందని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.తాసిల్దార్ తెలిపిన వివరాలు బంజార గ్రామానికి చెందిన బాధవత్ రాజు(55), భూక్యా కోటి (46), భుఖ్య సాయి (25)అనేవారు మీనవోలు సమీపంలోని కట్టలేరువద్దకు చేపల వేట కు మధ్యాహ్నం 3గంటల సమయం లో వెళ్లారని తెలిపారు.సాయంత్రం 6 గంటల వరకు గల్లంతయిన వారి ఆచూకీ తెలియలేదని తెలిపారు.ఘటన స్థలానికి తహసిల్దార్ ఉషాశారద, మధిర సిఐ మధు ,ఎర్రుపాలెం ఎస్సై రమేష్‌లు చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ,పోలీస్ సిబ్బంది సమాచారంతో ఖమ్మం నుండి ఎన్డిఆర్ ఎఫ్ బృందం సభ్యులు వచ్చి గాలింపు చర్యలు చేపడు తున్నారు. గల్లంతయిన వారి కుటుంబ సభ్యులు,బంజార గ్రామస్తులు పెద్ద ఎత్తున కట్టలేరు వద్దకు వచ్చి గాలింపు చేపట్టారు. గల్లంతయిన వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదనకు గురవుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు నానో యూరియా వాడాలి

**ఎర్రుపాలెం,నవభూమి,జులై 31:** రైతులు నానో యూరియా వాడకం వలన పర్యా వరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని మధిర సహాయవ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర తెలిపారు.మండల కేంద్రమైనఎర్రుపాలెంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించిఆయనమాట్లాడుతూ నానో యూరియావాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువమోతాదులో అందుతా యని,ప్రస్తుతం వాడే యూరియా కంటే నానో యూరియా ఖర్చు బాగా తక్కువగా ఉంటుందని తెలిపారు.నానో యూరియా ను ఎంపిక చేసుకున్న కలుపు మందులలో కలిపి పిచికారి చేసుకోవచ్చని రైతులకు సూచించారు. పంటలలో వాడుకోవలసిన ఎరువుల యాజమాన్యం పద్ధతులను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి బి సాయి శివ, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, కృష్ణకుమారి, గోపి, వెంకటేష్, సురేష్,సింధూర్ రైతులు పాల్గొన్నారు



# బిసి బిల్లు సాధనకు

# 4,5,6,7 తేదీల్లో 72 గంటల పాటు నిరాహార దీక్ష

- యుపిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి





**ఖమ్మం, నవభూమి జూలై 31:** బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహరదీక్ష చేపడుతున్నట్లు యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపారు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వుధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇంకెన్నాళ్లు బిసిలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే 42 శాతం బిల్లును ఆమోదించాలన్నారు. రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కవితక్క నేతృత్వంలో పోరాడతామన్నారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లు కోసం జరిగే 72 గంటల పాటు నిరాహారదీక్షలో బిసిలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం 72 గంటల నిరాహర దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాళ్లు ఎం.భారతి, జిల్లా నాయకురాలు గట్టు కరుణ, యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, నేతలు ఉదయ్‌కిరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెల కల్లా 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావాలి

- జియో థర్మల్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయండి
- సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు





**కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ల పనులు వచ్చే అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయాలని, టెండర్ పనులు ఖరారైన మరో 137 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి ఏడాదిలోగా పూర్తిచేయాలని, తద్వారా మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామర్థ్యం సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి చేపట్టిన సోలార్ పవర్ మరియు ఇతర వ్యాపార విస్తరణ చర్యలపైన లోతుగా సమీక్షించారు.

సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏజెన్సీలను, పర్యవేక్షక అధికారులను ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపథ్యంలో, ప్లాంటు నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల చర్యలు అతివేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ ప్లాంట్ పూర్తయితే రోజుకు 5 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున జియో థర్మల్ విద్యుత్తుకు మణుగూరు ప్రాంతంలో అవకాశం ఉందని నివేదికలు తెలుపుతున్నాయని, ఓఎన్జీసితో కలిసి ఇక్కడ అతి పెద్ద ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు నడుస్తున్న నేపథ్యంలో, ఉమ్మడిగా ప్లాంట్ ఏర్పాటుకు తక్షణమే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఓపెన్ కాస్ట్ గనుల డంపులపైన పవన విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు అధ్యయనం త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనితో పాటు ఇతర ఓపెన్ కాస్ట్ గనుల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా అధ్యయనం జరపాలని, నివేదికలు వెంటవెంటనే రూపొందించాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక దృష్టితో, అంకితభావంతో పనిచేయాలని మరోసారి తెలియజేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారితో కలిసి అక్కడ 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరిన నేపథ్యంలో త్వరలోనే ఒక ఉన్నత స్థాయి అధికారుల బృందం అక్కడికి వెళ్ళనున్నదని తెలిపారు. ఏమైనప్పటికీ పనుల పట్ల అలసత్వం పనికిరాదని, చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జీఎం (సిడిఎన్) ఎస్డీఎం సుభాని, జీఎం (సి.పి.పి.) ఎ.మనోహర్. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులు, పవర్ ప్రాజెక్ట్స్ శాఖ అధిపతి విశ్వనాథరాజు ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోరం సతీమణి కోరం లక్ష్మి





**ఇల్లెందు జులై 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి - మాధురి దంపతులను ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ గురువారం ఇల్లందు పట్టణ నాయకులతో కలిసి, ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు పొంగులేటి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వలస బంజారాలను, లంబాడీలను ఎస్టీ హోదా నుండి తొలగించాలి

### కొమురం భీం యువత్ కమిటీ డిమాండ్

**ఏనుకూరు, నవభూమి, జూలై 31:** రాష్ట్రంలోని వలస లంబాడీలను బంజారాలను వెంటనే ఎస్టి హోదా నుంచి తొలగించాలని కొమరం భీమ్ యూత్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఏన్కూరులో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ని లంబాడి, సుగాలి మరియు బంజారాలకు ఇవ్వబడిన షెడ్యూల్ తెగ ఎస్టి హోదాపై ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించడం తప్పేంటి అని వారు ప్రశ్నించారు. సీతక్కకు మంత్రి పదవి ఇవ్వడం ఓర్చుకోలేని లంబాడీలు ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆదివాసి ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఒక ఆదివాసి బిడ్డగా,ప్రజాప్రతినిధిగా ఆదివాసీల తరపున మరియు ఆధార్ సొసైటీ మెంబర్గా సుప్రీంకోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాజ్యాంగంలోనీ ఆర్టికల్ 342 నిబంధనలను ఉల్లంఘించడమే అన్నారు. ఈ కార్యక్రమం ఏన్కూర్ మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, నాచారం మాజీ సర్పంచ్ వర్స రాంబాబు,గంగులనాచారం మాజీ సర్పంచ్ వర్స మల్లేష్, ఆదివాసి పెద్దలు బండ వెంకటేశ్వర్లు, సున్నం నర్సింహా రావు, ఆదివాసి సంక్షేమ పరిషత్, ఖమ్మం జిల్లా నాయకులు వర్స నాగరాజు, బండ కృష్ణ, బొర్ర నాగేశ్వరావు, మడకం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు విద్యాభివృద్ధికి 470 కోట్లు

- పేద పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి







**తిరుమలాయపాలెం నవభూమి జూలై 31-** పాలేరు నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. "పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు%ా% వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాలకు శంకుస్థాపన**

కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. "ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది" అని మంత్రి అన్నారు.

**76 మంది బాలికలకు సైకిళ్లు**

పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. "పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళ్లు అందిస్తాం" అని తెలిపారు.

**లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు**

ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. "పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

**విద్యా రంగానికి 470 కోట్ల రూపాయలు**

"గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి 470 కోట్ల రూపాయల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది" అని మంత్రి వివరించారు.

**వ్యక్తిగతంగా సహాయం చేస్తానని హామీ**

"ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు.

**విమర్శలపై ఘాటు వ్యాఖ్యలు**

"పూర్వ ప్రభుత్వ పరిపాలన వల్లే ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది" అని మంత్రి వ్యాఖ్యానించారు.

## అలుపెరగని పోరాటయోధుడు

# అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూణెం లింగన్న

- న్యూడెమోక్రసీ ఘన నివాళి

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 31-** ప్రతిఘటన పోరాటయోధుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూణెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో లింగన్నకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మండల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న తన యవ్వన జీవితం మొత్తం ఆదివాసి హక్కుల కొరకు పోడు సాగుదారుల కొరకు దున్నేవాడికే భూమి దక్కాలని నిరంతరం పోరాటం చేసి రాజ్యం చేత హత్యగావించబడి నేటికి ఆరు సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ లింగన్నకు ఘనంగా నివాళు లర్పిస్తుంది. కామ్రేడ్ లింగన్న నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు పని చేశారు దోపిడీ పీడన అణిచివేత లేని సమాజం కొరకు అడవులను అడవిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిలబడి ఉద్యమాన్ని నడిపించినవాడు. కామ్రేడ్ లింగన్నను 2019 జూలై 31న కేసీఆర్ ప్రభుత్వం కర్కషంగా భూటకపు ఎన్కౌంటర్ చేయడం జరిగింది. ఎన్కౌంటర్లు మొత్తం బూటకమేనని నక్సలైట్లను ఏరి పారేస్తామని ఒకపక్క మతోన్మాదాన్ని తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల పేరుతోనే



అడవులను జల్లెడ పట్టడం ! మరోపక్క 2026 మార్చి వరకు నక్సలైట్లును ఏరిపారెతెస్తామని చెప్పి అమిత్ షా ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయని భూమి ఉన్నంతకాలం ప్రశ్నించే తత్వం మిగిలిపోతుందని నక్సలిజాన్ని అంతమందించడం ఎవరి తరం కాదని వారు అన్నారు. కామ్రేడ్ లింగన్న ఆశయాలు వారు అందించిన రాజకీయాలు నేటి యువతరానికి ఆదర్శంగా ఉన్నాయని ఆశయ సాధనలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ముందుకు సాగుతున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్,బింగి శ్రీను, సకినాల వెంకన్న,రామకృష్ణ, సంజీవ,ఎన్నబోయిన ఉప్పయ్య,పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ఫహీమ్ దాదాకు ఘన సన్మానం



**కొత్తగూడెం జులై 31 నవభూమి:** అశ్వరావుపేట సిపిఐ జిల్లా మహాసభలలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ని 19వ డివిజన్ భగత్ సింగ్ శాఖ తరపు నుండి రసూల్ పాషా అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఫహీమ్ మాట్లాడుతూ నా పై నమ్మకం విశ్వాసంతో చిన్న వయసులో జిల్లా బాధ్యతలు అప్పగించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కు కృతజ్ఞతలు తెలిపారు, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొని విజయవంతం చేస్తానని, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఫహీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు డబ్బేటి గురుమూర్తి, ఖయ్యూమ్, ఎండి హనీఫ్, యాకూబ్, షహీన్, కోరిమి సురేష్, జలీల్, యూసుఫ్, రసూల్, రఫీ, రణధీర్, జానీ, అజిత్, వంశీ, రహీం సంజయ్, సల్మాన్, సలీం, అజీమ్, విజయ్ కాంత్, హమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన





**దమ్మపేట జులై 31 నవభూమి:** దమ్మపేట మండలంలో పలు గ్రామాలలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మల్కారం గ్రామంలో రావూరి సాయికుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హను రక్త పరీక్షా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మందలపల్లి గ్రామంలో మేఘన బాబు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకంపాలెం గ్రామంలో బైట కన్నమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాకా రమేష్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతుల జారీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లలో అనుమతులు ఇవ్వరాదు
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 31:** పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను గూగుల్ ఎర్త్ వినియోగిస్తూ కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులు మంజూరు చేసే సమయంలో నియమ, నిబంధనలు క్షేత్ర స్థాయిలో అనుసరించేలా చూడాలని అన్నారు. నిబంధనల మేరకు ఓపెన్ స్పెస్ తప్పని సరిగా లేఔట్ ఏరియాలో ఉండాలని, లేఔట్ లో గ్రీనరీ చెట్ల పెంపకానికి కేటాయింపులు జరగాలని అన్నారు. లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చర్యలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల లోని నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.

లేఔట్ లకు డ్రాఫ్ట్ అనుమతులు జారీ చేసిన తర్వాత విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్ డిమాండ్ నోటీస్ అందించాలని, వారం రోజుల వ్యవధిలోగా చెల్లింపులు పూర్తి చేయాలని లేని పక్షంలో డ్రాఫ్ట్ అనుమతులు ఉప సంహరించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ డెవలపర్లు విద్యుత్ స్తంభాల తరలింపుకై చెల్లింపులు చేసిన వారం రోజుల వ్యవధిలోగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలని, దీనిపై ప్రత్యేకంగా ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ కు లేఖ రాయాలని అన్నారు. విద్యుత్ స్తంభాల తరలింపు ఆలస్యం కావడం వల్ల లేఔట్ తుది అనుమతులు జారీ పెండింగ్ లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. డి.ఎల్.సి కమిటీ లో ఉన్న ఎస్.ఈ. స్థాయి అధికారులు స్వయంగా ధృవీకరించిన డాక్యుమెంట్స్ మాత్రమే సమావేశానికి తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి డి.ఎల్.సి. సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఈ.ఈ. మహేష్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# కేంద్ర ఓబీసీ జాబితాలో 40 కులాలను చేర్చాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 31:** రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కేంద్ర ఓబీసీ జాబితాను 2016 సం?లో ప్రకటించడం జరిగింది. అయితే అప్పటికే రాష్ట్ర బీసీ జాబితాలో 112 కులాలుండగా, కేంద్రం మాత్రం 90 కులాలతో మాత్రమే జాబితా ప్రకటించడం జరిగింది. తదనంతర కాలంలో తెలంగాణ రాష్ట్ర జాబితాలో అనాథలను మరియు మరో 17 కులాలను రాష్ట్ర ప్రభుత్వం చేర్చింది. దీంతో రాష్ట్రంలోని బీసీ జాబితాలో మొత్తం కులాల సంఖ్య 130కి చేరగా, కేంద్ర జాబితాలో చేర్చవలసిన కులాల సంఖ్య 40కి చేరింది. కేంద్ర జాబితాలో లేనటువంటి కులాలను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం 2016 నుండి వివిధ దఫాలుగా కేంద్రాన్ని కోరుతూ వస్తుంది. 2016 నుంచి 2020 వరకు అప్పటి బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ లేఖలు రాయటం జరిగింది. 2021 డిసెంబర్ నెలలో మొత్తం 40 కులాలను కేంద్ర జాబితాలో చేర్చే విషయంలో జాతీయ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో విచారణ కూడా జరిగింది.

తదనంతరం 2023 సెప్టెంబర్ 5న జాతీయ బీసీ కమిషన్ అధ్యక్షుడు హంసరాజ్ గంగారామ్ ఆహీర్ ఆధ్వర్యంలో మరో మారు న్యూఢిల్లీలో విచారణ చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ఈ 40 కులాలను కేంద్ర జాబితాలో చేర్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. ఈ 40 కులాలకు చెందినవారు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో మరియు ఉద్యోగరంగంలో తమ అవకాశాలను కోల్పోతున్నారు. కావున సదరు 40 కులాలను వెంటనే కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చవలసిందిగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఛైర్మన్ జి.నిరంజన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు ఆయన కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రి శ్రీ వీరేంద్ర కుమార్ కి ఒక లేఖ రాశారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన గిరిబాబు





**జూలురుపాడు,జూలై 31(నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న మోదుగు ఆదామ్ ( నవ భూమి), మోదుగు ప్రభాకర్ (ఆంధ్ర ప్రభ ) సోదర ద్వయం తండ్రి మోదుగు రాజయ్య అనారోగ్యంతో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు ఖమ్మంలో కార్తిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్న రాజయ్య ను పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదే ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న మండల పరిధిలోని కొత్తూరు పంచాయతి పెద్ద హరిజనవాడ గ్రామానికి చెందిన గొడ్ల వెంకటేశ్వర్లు ను సైతం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయనతో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు సొసైటీ డైరెక్టర్ చాపల మడుగు రాంమూర్తి,తాళ్లూరి రామారావు,భూక్యా దేవిలాల్ నాయక్,పురస్తపురపు రామకృష్ణ,యాసం నాగరాజు,పోతురాజు కృష్ణ,హెమ్లా తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5 గనిలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**రుద్రంపూర్ జూలై 31 నవభూమి ప్రతినిధి:** పీవీకే 5 మైన్ నందు సిలివెరి రామస్వామి, పోషయ్య ఉద్యోగులు గురువారం పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు. సన్మాన గ్రహీతలను ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ రామస్వామి, పోశం ఇద్దరు ఉద్యోగులు కంపెనీలో గత 38 సంవత్సరాలు ఎలాంటి రిమార్క్స్ లేకుండా సర్వీస్ పూర్తి చేయడం గొప్ప విషయమని తెలిపినారు. వీరు ఇద్దరు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణతో అధికారులు సూపర్ వైజర్ల సూచనలను పాటిస్తూ విధులు నిర్వహిచే వారని కొనియాడినారు. రిటైర్మెంట్ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని కోరినారు.రామస్వామికి, పోశం కి ఐ ఎన్ టీ యు సి తరపున పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సాంబమూర్తి, వై శంకర్, సీతారాం, వీరన్న, ఘన్ శ్యామ్, కొమ్ము సాంబయ్య, హుస్సేన్, రోహిత్, సారయ్య,ఎన్ శంకర్, బాలు, వీరితో పాటు అన్ని యూనియన్ ల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

■ ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి








**కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి:** సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి. శ్రీనివాసరావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు.

జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి కలెక్టర్, వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు.136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం, పారదర్శకతకు సార్థకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా,%ఎ%మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలి

■ కవితక్కను విమర్శించే స్థాయి కాంగ్రెస్ మహిళా నాయకులకు లేదు

■ జాగృతి నేత వీరన్న






**కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని తెలంగాణ జాగృతి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి డి వీరన్న అన్నారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలని కోరుతూ ఆగస్టు 4,5, 6 తేదీలలో హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితక్క నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కొత్తగూడెం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం చేయాలని గత రెండు సంవత్సరాల నుండి ఏకధాటిగా బీసి హక్కుల కోసం ఉద్యమిస్తున్న కవితక్క పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి క్యాబినెట్లో ఆర్డినెన్స్ చేయడం జరిగిందని దానిని ఆమోదించేంతవరకు జాగృతి పోరాటం చేస్తుందని అన్నారు. నేడు బీసీ సంఘాల జేఏసీగా ఉద్యమిస్తున్నారంటే దానికి కారణం కవితక్క అన్నారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను చూపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను ప్రదర్శిస్తూ పబ్బం గడుపుతుందని అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని మహిళ కాంగ్రెస్ నాయకులు బీసీల కోసం పోరాటం చేస్తున్న కవితక్క మీద అవావాకులు, చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కోసం బహిరంగ చర్చకు సిద్ధం అని అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కవితక్కని విమర్శించే అర్హత లేదని పేర్కొన్నారు. బీసీ బిల్లుకు చట్టబద్ధత కోసం జరిగే నిరాహార దీక్షను జిల్లాలోని సబ్బండ వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ లకావత్ సురేష్, రాయల రమణయ్య, మాలోత్ రాజేంద్ర నాయక్, పృధ్వి, రేణుక, స్వరూప, ఆదినారాయణ, ప్రవీణ్, ప్రసాద్, వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జమలాపురం ఉన్నత పాఠశాలకు మైక్రోస్కోప్ బహుకరణ



ఎర్రుపాలెం,నవభూమి,జులై 31: మండల పరిధిలోని జమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం గ్రామానికి చెందిన పాఠశాలఇంగ్లీష్ ఉపాధ్యాయురా లు వీరమాచనేని వత్సలాదేవి కుటుంబ సభ్యులు వీరమాచనేని జగదీష్ చంద్ర బాబు,వీరమాచినేని వెంకటకృష్ణ తండ్రి వీరమాచనేని రామచంద్రరావు జ్ఞాపకార్థ ము 5000 రూపాయలు విలువగల మైక్రో స్కోప్ నుబహుకరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగులంచ జ్యోతిశ్రీ మాట్లాడుతూ దాతలు ఇచ్చినటు వంటి ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ మంచిగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించా లని కోరారు.తమ తండ్రి వీరమాచినేని రామచంద్రరావు జ్ఞాపకార్థము మైక్రోస్కోప్ పాఠశాలకు బహుకరించినందుకు వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగులంచ జ్యోతిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేములపల్లి బాలకృష్ణ,పద్మజ,యాకోబు, తిరుమల,సుమలత,లక్ష్మి,శ్రీను మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



జూలురుపాడు, జూలై 31 (నవభూమి ప్రతినిధి) సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యమని ముఖ్యంగా మహిళా అభివృద్ధి చిరునామా ఇందిరమ్మ రాజ్యమని పునరుద్ఘాటించారు. గురువారం మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కి దక్కిందన్నారు.మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉచిత బస్, వంట గ్యాస్, ఉచిత విద్యుత్,మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఆర్ టి సి బస్ ల నిర్వహణ తదితర అనేకం అమలు చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మంగిలాల్, మధు, రాంబాబు, నవీన్, హరీష్, గోపాల రెడ్డి, నరసింహా రావు, పాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణపై

## వివిధ శాఖాధిపతులతో జి.ఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ సమీక్ష

కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి: సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ కేంద్ర వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్ల విషయమై జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ తన ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు చేశారు. కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సింగరేణి పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, సింగరేణీయులు మరియు వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ ఆర్ సి శ్రీ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు, జిఎం (ఈ ఎం) ఎం. రామనాథం, ఏజిఎం(ఈఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, కే.అజయ్ కుమార్, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉషా, డిజిఎం (ఎఫ్ ఏ) దామోదర్, ఎస్ ఈ (ఈఎం) రామ శేషయ్య, డివై.పిఎం లు కే.సునీల్ కుమార్, కే.శివ కుమార్, జి.కే.కిరణ్



కుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, ఎస్ఈ(సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, మేనేజర్ (ఫారెస్ట్రి) ఆర్‌బి డేవిడ్ అభిలాష్, ఏఈ(సివిల్) బి.క్రాంతి, జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# గిరిజన పేద విద్యార్థులకు

## విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి





పాల్వంచ జులై 31 నవభూమి ప్రతినిది: విద్యా సౌకర్యానికి నోచుకోని గిరిజన పేద విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి కోరారు. పాల్వంచ మండలం లోని బంద్రుగొండ పంచాయతీ పరిధి లోగల అటవీ ప్రాంతంలో ఉన్న కోయగట్టు గ్రామం కు మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ముందుగా గిరిజన గ్రామస్తులు మేళ తాళాలతో విద్యాశాఖ అధికారితో పాటు ఆయనతో పాటు వచ్చిన అధికారులందరిని ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డులో ఏర్పాటు చేసిన పాఠశాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు పాఠశాల లేక విద్యార్థులు ఇతర ప్రాంతాలకు పోలేని పరిస్థితిని దృశ్య దీన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతనంగా కొత్త పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని, దీన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలకు పంపించేందుకు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులందరికీ రెండు జతల యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించడమే కాకుండా, మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. విద్యార్థులకు కావాల్సిన వసతులు అన్ని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు మాట్లాడుతూ గ్రామంలో చదువు రాని వారందరికి కూడా కొద్ది రోజుల్లో వయోజన విద్య చెప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను చదువుకొని వారీ లిస్ట్ తయారు చేసి తమకు అందించవలసిందిగా సంబంధిత సీఆర్పీ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరా చారి పదవి విరమణ ను పురస్కరించుకొని ఆయనను మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్లు షేక్ సైదులు, సతీష్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజు శేఖర్, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, సి ఆర్ పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు భూక్యా శ్రీనివాస్, భిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపిఎస్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాలు

అశ్వారావుపేట రూరల్ జూలై 31 నవభూమి: అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అశ్వారావుపేట లోఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల మరియు బాలుర గురుకుల పాఠశాలలో వైద్యాధికారి రాందాస్ నాయక్ తన సిబ్బంది తో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం ముప్పై మంది విద్యార్థులకు వివిధ రుగ్మతలకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులు ఇచ్చారు. జ్వరం ఉన్న ముగ్గురు విద్యార్థులకు మలేరియా టెస్ట్ నిర్వహించారు. అందరికీ నెగెటివ్ ఫలితాలు వచ్చాయి. జ్వరం తో ఉన్న వారికి రాడికల్ చికిత్సలు చేసారు ఎవరికీ మలేరియా లేదు అని ఫలితాలు వచ్చాయి. వర్షా కాలంలో ఎక్కువగా తడవ కూడదని, గోరు వచ్చని నీరు తాగాలని, పొడి దుస్తులు ధరించాలని, తడివి ధరించడం వల్ల చర్మ సంబంధిత వ్యాధులు, దద్దుర్లు వచ్చే అవకాశం ఉందని, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సూచించారు.



విద్యార్డులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వస్తె వెంటనే ఆశాను కానీ, హెల్త్ అసిస్టెంట్ ను కానీ, ఎ . ఎన్ ఎం లేదా ఎం ఎల్ ఎచ్ పి ను కానీ



సంప్రదించి, తగు సలహా పొందాలని వైద్యుడు పలు సూచనలు సూచించారు. ఈ వైద్య శిబిరం లో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ నిరోషా, రేణుకా రాణి, స్టాఫ్ నర్సు పావని, జ్యోతి , మరియు ఆశా పావని పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



ఖమ్మం క్రైం, నవభూమి, జూలై 31 : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

ఎం.ముత్తయ్య (ఏఎస్ఐ), డి.లచ్చు (ఏఎస్ఐ), డి.మోహనరావు(ఏఆర్ ఏఎస్ఐ), కె. సైదయ్య (హెడ్ కానిస్టేబుల్ ),
ఏ ఎస్ఐ. మస్నూర్ (హెడ్ కానిస్టేబుల్ ),
ఎన్.బాలకృష్ణ (ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ),
కె. వెంకయ్య( హెడ్ కానిస్టేబుల్ ),
కె. ఆనందరావు (హెడ్ కానిస్టేబుల్ )

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, సురేష్, నాగులమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాకర్ల గ్రామ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ తీర్థం

### బిఆర్ఎస్ పార్టీ మాజీ నేత చావా వెల్లడి



జూలూరుపాడు, జూలై 31 (నవభూమి ప్రతినిధి)- తనను నమ్ముకున్న కార్యకర్తలు,కాకర్ల గ్రామ సమగ్ర అభివృద్ధికి, వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) మండల మాజీ అధ్యక్షులు చావా వెంకట రామారావు వెల్లడించారు. గురువారం కాకర్ల గ్రామంలో ఏర్పాటు ఒక కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కొంత మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చావా మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నాయకునిగా ఉన్నప్పటి నుంచి రాందాస్ నాయక్ తో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. బేషరతుగా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.నాలుగు దశాబ్దాల క్రితం కాకర్ల ఎస్సీ కాలనీలో టి డి పి ఇచ్చిన ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, దుబ్బ తండా లో నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్లకు సి సి రోడ్ సౌకర్యం కల్పించాలని,దుబ్బ తండా నుంచి సుజాతా నగర్ మండలంలోని రాఘవాపురం రోడ్డు అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలసి ప్రజా అభివృద్ధి కోసం పనిచేసే అవకాశం రావటం సంతోషం కలిగించిదని అన్నారు.ఈ కార్య క్రమంలో లేళ్ల వెంకటరెడ్డి,సొసైటీ చైర్మన్ చీమల పాటి బిక్షం,మంగీలాల్, ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహా రావు,మాజీ ఎం పీ టి సి పొన్నెకంటి సతీష్, మల్లెల నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు

# ఒకే చోట నిర్మించాలి

- తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలి
- మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ తదితర అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం
- నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

■ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 31: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తరుణీ హాట్ లో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ నుంచి మంత్రి తెలుసుకొని పలు సూచనలు చేశారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల





స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ తదితర అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గతంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ సమకూర్చుకునేలా ప్లాన్‌లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

■ టియుసిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ప్రదర్శన ధర్నా






పాల్వంచ జూలై 31 నవభూమి ప్రతినిధి: కనీస వేతనం 26 వేలు, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్, ఎనిమిది గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టియుసిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ లోని నవభారత్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం ధర్నా నిర్వహించారు. ఈధర్నాలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పోరాడుతూఉంటే, ఓ పక్క ప్రభుత్వాలు 8 గంటల పనిని రద్దు చేసి, 282 జీవోను తెచ్చి పది గంటలు పని చేయాలని హుకుం జారీ చేస్తున్నారని, కార్మికులు, ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే ఎంపీలు ఎమ్మెల్సీలు ఒక్క కలం పోటుతో లక్షల రూపాయల జీతాన్ని తీసుకుంటా ఉన్నారని, ప్రజా ప్రతినిధులు దిగిపోతే 50 వేల రూపాయల పించిని తీసుకుంటా ఉన్నారని, ఒక కార్మికుడు 35 సంవత్సరాలు రెక్కలు ముక్కలుగా పని చేసుకుని సంస్థలకు లాభాలు తెస్తే, కార్మికుడు దిగిపోతే, వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు. ఇదెక్కడి న్యాయమన్నారు. కార్మికుడు దిగిపోతే కనీస పెన్షన్ 9, వేల రూపాయలు, సామాజిక భద్రతను కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను, విరమించుకొని రాష్ట్ర అసెంబ్లీలో లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ తీర్మానించి కార్మికులపై తమ చిత్తశుద్ధిని, నిరూపించుకోవాలన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ కేజీబీవీ మోడల్ స్కూల్స్ యూనివర్సిటీలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి నివేదిక ప్రకారం మినిమం బేసిక్ ను నిర్ణయించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ విధానాన్ని రద్దు చేసి, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ కాలేజీలలో సిబ్బందికి అర్హత కనుగుణంగా వేతనాలు కేటగిరీ వారీగా వేతనాలు చెల్లించాలని, భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు పథకాలు పెంచాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కార్మికులకు అప్పగించడాన్ని విరమించుకోవాలన్నారు. మున్సిపల్ గ్రామపంచాయతీ హాస్పిటల్స్ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లిచి, పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలన్నారు. ఆటో మోటర్ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులో ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేలు ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, బొగ్గు నాణ్యతను పెంచి ఓపెన్ మార్కెట్ చేయాలని, కేజీబీవీ మోడల్ స్కూల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి పని భారాన్ని తగ్గించి, వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలని, ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిపిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ ఉపాధ్యక్షులు గోనెల రమేష్ వై గోపాలరావు, టియుసిఐ జిల్లా నాయకులు, మల్లెల వెంకటేశ్వర్లు, యం రాజశేఖర్, వేల్పుల రమేష్, బి మల్సూర్, వేముల గురునాథం మిట్టపల్లి రాజేందర్, జానయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, కే వీరన్న మల్లెల రామయ్య, శ్రీహరి, కుంజా భాస్కర్ బొల్లి రవి రాణి, కొత్తపల్లి రఘు, సదా వెంకటేశ్వర్లు, భాజ్య శీను, మోటం సంపత్, ఉమా, బాలు, బండారు లక్ష్మీ మీన స్వప్న రఫీ సంజీవ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటు ధరల్లో మెరుగైన వైద్యం అందించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం గణేష్ టెంపుల్ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన యామిని హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి ఆధ్వర్యంలో శ్రావణ మాస గాజుల వేడుక





**రుద్రంపూర్ జులై 31 నవభూమి:** ముఖ్య అతిథి గా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొని మహిళలకు వాయినం ఇస్తూ గాజుల వేడుక గురించి మాట్లాడుతూ శ్రావణ మాసంలో ప్రకృతి శివ పార్వతుల యొక్క ఆశీర్వాదం నిండుగా మహిళలకు వుండడం కోసం సిరి సంపదలు సౌభాగ్యాని కావాలని కోరుకుంటూ ప్రతి మహిళ పచ్చని గాజులు ధరించడం అనవాయితీ కాబట్టి మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాజుల వేడుకను 18 వార్డ్‌లో కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పుష్పలత, రమాదేవి, లలిత, అరుణ, విద్య, కృష్ణ వేణి, భవాని, సరిత, రత్నకుమారి, ఉమ, కళావతి, 18 వార్డు మహిళలు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల వద్దకు కాంగ్రెస్ పాదయాత్ర

### పాద యాత్రలో పాల్గొన్న బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు, అభివృద్ధి దిశగా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలవద్దకు కాంగ్రెస్ పాదయాత్ర పరిగిలో ప్రారంభమైంది. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఈ పాదయాత్రకు నాంది పలికారు. మొత్తం 12 కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ పాదయాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 31:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరుఅయినముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద లబ్ధిదారు లకు చెక్కులు పంపిణీ చేశారు.రామన్న పాలెం గ్రామానికి చెందిన పాతూరి రాజేష్ కు 60 వేల రూపాయలు,అయ్యవారి గూడెం గ్రామానికి చెందిన శీలం కృష్ణారెడ్డి 22.500 రూపాయలు,వెర్రిశెట్టి వెంకట నరసమ్మ 50 వేల రూపాయలు,శీలం ముత్తారెడ్డి 25 వేలరూపాయలు,బండారు వీరభద్రం 45 వేల రూపాయలు,షేక్ అసెంబి 17.500 రూపాయలు,పొట్టేటి బానుశ్రీ 12 వేల రూపాయలు,శీలం లక్ష్మా రెడ్డి 35 వేల రూపాయలు శీలం కృష్ణారెడ్డి 57.500 వేల రూపాయలు,తలపురెడ్డి రుక్మిణి 22,500 రూపాయలు,శీలం సుశీల 60 వేల రూపాయలు,మండదపు కళావతి 49 వేల రూపాయలు,పెనుగొండ రామయ్య 60 వేల రూపాయలు,శీలం ఉమామహేశ్వరెడ్డి 32.500 రూపాయలు పొట్టపింజర మేరమ్మ 8 వేలరూపాయలు, చింతల రాధాకృష్ణ 40 వేల రూపాయలు, వేల్పుల సరోజిని 15 వేల రూపాయలు, నాగిరెడ్డి మమత 60 వేల రూపాయలు, శీలం కృష్ణవేణి 19,500 రూపాయలు, కోటపర్తి తెరజమ్మ 17 వేల రూపాయలు, శీలం విజయలక్ష్మి 60 వేల రూపాయలు, ఎల్లపి బాలస్వామి 10,500 రూపాయలు, జంగా నరేంద్రరెడ్డి 60 వేల రూపాయలు, యరమలవినసారెడ్డి47,500రూపాయలు దొడ్డ నగేష్ కుమార్ 20 వేల రూపాయలు షేక్ సాజిత్ పాషా 32.500 రూపాయలు షేక్ మహా బి 21 వేల రూపాయలు పులి వెంకటరత్నం 50 వేల రూపాయలు 28 మంది లబ్ధిదారులు కలిపి మొత్తం 10,09.500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం/కూసుమంచి,నవభూమి, జూలై 31:** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయుర్వేద, యునానీ, హెూమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి. సేవలు, మందుల అందుబాటు, సూచిక బోర్డు, వైద్య సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ప్రసూతి కాన్పుల గది, అపరేషన్ థియేటర్ పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గర్భిణిల కాన్పుల గదిలో కావాల్సిన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు.

ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వైద్యాధికారులు డా. సాయికుమార్, డా. లక్ష్మిలోహిత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.







## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు ఘన సన్మానం



**కొత్తగూడెం జులై 31 నవభూమి ప్రతినిధి:** సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మూడోసారి సాబీర్ పాషా ఎన్నికైన సందర్భంగా బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్లో ఖమ్మంకు చెందిన ప్రముఖులు డాక్టర్ ఖలీల్, డాక్టర్ ఖాదర్, సాబీర్ పాషా ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ వసీం, రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, సీనియర్ జర్నలిస్ట్ వహాబ్, ఉర్దూగర్ సెక్రటరీ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సింగరేణి దళిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

### కొత్తగూడెం ఏరియా జిఎం సాల్మన్ రాజుకు వినతి పత్రం



**రుద్రంపూర్ జూలై 31 నవభూమి:** వీకే సెవెన్ హాఫ్ లోడింగ్ కొత్తగా వచ్చిన సౌదా పనిచేయబోయే ప్రతి ఒక్క కార్మికుడికి ఈపీఎఫ్ కాకుండా సీఎం పిఎఫ్ కట్ చేయాలని ఈ ఎస్ ఐ సి సౌకర్యాన్ని కల్పించాలని ఈఎస్ఐ కార్డులో కార్మికుడిని వారి యొక్క కుటుంబ సభ్యులను జతపరచాలని ఈ ఎస్ ఐ సి డిస్పెన్సరీలను రూరల్ సబ్ రూలర్ ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్క కార్మికుడికి ఇన్సూరెన్స్ చేయాలని ఇయర్లీ బోనస్ 8.33 చెల్లించాలని సంవత్సరంలో 11 వేతనంతో కూడిన హాలిడేస్ ఇవ్వాలని హాలిడే రోజున ఓవర్ టైం పని చేయించుకున్నట్లయితే పూర్తి బాధ్యత కంపెనీ భరిస్తూ రెండింతల వేతనం చెల్లించాలని వేతనంతో కూడిన రెస్ట్ ఇవ్వాలని వాల్వో డ్రైవర్ కి హైస్కిల్డ్ వేతనం చెల్లించాలని గ్రాడ్యువిటీ కట్ చేయాలని పూర్తి చట్టబద్ధమైన ఎలవెన్సులను ఇన్ టైం శాలరీలను పేమెంట్ స్లిప్ లను ఇవ్వాలని వాల్వో డ్రైవర్లకి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఓవర్ లోడ్ వెయ్యొద్దని బాడీ లెవెల్ లోనే లోడింగ్ చేయాలని మాట్లాడడం జరిగింది. ఇట్టి విషయంలో జిఎం సాల్మన్ రాజు మాట్లాడుతూ సీఎం పిఎఫ్ కట్ చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈఎస్ఐ సి డిస్పెన్సరీస్ లను ఏర్పాటు చేయడానికి చర్చిస్తామని మరిన్ని విషయాలను కూడా చర్చిస్తామని చెప్పడం జరిగింది. టీఎస్ డీకేఎస్ డిస్టిక్ ప్రెసిడెంట్ కల్లపల్లి శివశంకర్ సీఎం పిఎఫ్ ని కట్ చేస్తామని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. డిస్టిక్ ప్రెసిడెంట్ కల్లపల్లి శివశంకర్ వైస్ ప్రెసిడెంట్ టీ చరణ్ సెక్రెటరీ సతీష్ రాజు సంపత్ శ్రీను భాస్కర్

## జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ కసరత్తు పూర్తి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించిన గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు,అలాగే పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల భర్తీకి సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పూర్తి చేసింది. ఈ మేరకు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ప్రత్యేక జాబితాను సిద్ధం చేశారు

# రైతు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె





**అశ్వారావుపేట టౌన్ జూలై 31 నవభూమి:** అశ్వారావుపేట రైతు వేదికలో ఐదు రోజులపాటు నిర్వహించే సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ ఆకాంక్షమేళ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వేదాంతపురం పంచాయతీ తిమ్మాపురం గ్రామంలో పోడుపట్టాలు పొందిన రైతుల ప్లాంటేషన్లను సందర్శించి ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడ్డ బోరు మోటర్లు విద్యుత్తు లైన్ల వివరాలు పరిశీలించి స్థానిక రైతులతో ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆర్ పద్మావతి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామంలో మిండా చిన్న దుర్గయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆకుల నాగమణి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వినాయకపురం కళ్యాణమండపం నందు తిరుమల కుంట గ్రామానికి చెందిన చీమకుర్తి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తిరుమలకుంట గ్రామంలో పల్లేల తరుణ్తేజ చెల్లెలి నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. దమ్మపేట మండలం అంకంపాలెం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఐటీడీఏ భద్రాచలం ఆశ్రమ పాఠశాల నందు 35 సంవత్సరాలు విధులు నిర్వహించి ఉత్తమ వంట మనిషిగా అవార్డు అందుకున్న సోయం రాములమ్మ పదవీ విరమణ వేడుకలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు వ్యవసాయం చేసి లాభాలు పొందాలి

- పాల్వంచ సొసైటీ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ జులై 31 నవభూమి ప్రతినిది:** రైతులు మునగ, ఆయిల్ ఫామ్, పత్తిలో అంతర పంటగా మునగ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక లాభాలు పొందాలని, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. చుంచుపల్లి మండలం పరిధిలోని ప్రశాంతి నగర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సంపూర్ణత అభియాన్ సమరోహ ఆకాంక్ష మేల కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఏ డి ఏ యు.నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని, నానో యూరియా వాడాలన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టే విధానాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఆత్మ డి పి డి సరిత, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భరత్, ఏడిఏ యు. నరసింహారావు, డివిజన్ కు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు శంభో శంకర్, రాకేష్, రాజేశ్వరి, కరుణ, నర్మదా, దీపక్ ఆనంద్, పాల్వంచ, జూలూరుపాడు సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు

- సేవాలాల్ సేనకు లేదు
- ఆదివాస నాయకుడు గనిబోయిన చింపిరయ్య (శ్రీను)



**బూర్గంపాడు జులై 31 నవభూమి:** బూర్గంపాడు మండలం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ను విమర్శించే అర్హత మీకు లేదని ఆదివాసీ నాయకుడు గనిబోయిన చింపిరయ్య (శ్రీను) అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వలస బంజారాలను, లంబాడీలను తక్షణమే ఎస్టీ హోదా రద్దు చేయాలని బూర్గంపాడు మండల ఆదివాసి జేఏసీ డిమాండ్ చేసింది. మీ లంబాడ ఓట్ల తో కాదు.... మా ఆదివాసి సమాజం ఓట్లతో తెల్లం వెంకట్రావు గెలిచారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి, సుగాలి బంజారా వర్గాలకు ఇవ్వబడిన షెడ్యూల్డ్ తెగ (యస్ టి)హోదాపై తెల్లం వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని, వార్తపై స్పందించిన లంబాడీలు, సేవాలాల్ సేన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జేజే రాంబాబు, ఆధార్ సొసైటీ జాతీయ అధ్యక్షులు బూర్గంపాడు ఆదివాసి జేఏసీ సభ్యులు బొర్ర భద్రయ్య, మెండి భాస్కర్, సపాక నాగేశ్వరరావు, కోర్సు వెంకటేశ్వర్లు, పోడియం సత్యం, ధనసరి శ్రీను, నాయకుడు నాయకులు జమ శ్రీను, రాజినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.